# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ**
**తేదీ : డిసెంబరు 20, 2016**

**ప్రచురణార్థం/ప్రసారార్థం :**

## ఇపిఎఫ్ వడ్డీరేటు తగ్గించి కార్మికుల పొట్ట కొట్టడాన్ని ప్రతిఘటించండి

2016-17 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ఇపిఎఫ్ మీద వడ్డీరేటును 8.8 శాతం నుండి 8.65 శాతానికి తగ్గించడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది. వడ్డీరేటు 0.15 శాతం తగ్గించినందువలన 2014-15 ఆర్థిక సంవత్సరం నిల్వల మీద లెక్కవేసినా కార్మికులు సంవత్సరానికి 568 కోట్ల రూపాయలు నష్టపోతున్నారు. ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో చెప్పినట్లుగానే ఇపిఎఫ్ వడ్డీరేటును ప్లిక్ ప్రావిడెంట్ ఫండ్, జనరల్ ప్రావిడెండ్ ఫండ్‌ల మీద ఇచ్చే వడ్డీరేటు స్థాయికి తగ్గించేందుకే ప్రభుత్వం ఈ పని చేసింది. అమలులో భాగంగా కార్మికులకు తీవ్రమయిన నష్టం చేటాన్ని వ్యతిరేకించాలని కోరుతున్నాము.

అంతకుముందు కూడా ప్రభుత్వం కార్మికుల వేతనాలు తగ్గిస్తూ అనేక నిర్ణయాలు తీసుకుంది. ఇపిఎఫ్ మీద వడ్డీరేటు తగ్గింపు, ఇపిఎఫ్ విత్‌డ్రావల్ మీద ఆంక్షలు, ఇపిఎఫ్ మీద పన్ను నిర్ణయాలు కార్మికులను ఆగ్రహానికి గురి చేశాయి. కార్మికులు రోడ్ల మీదకు వచ్చి పోరాడిన తర్వాతనే ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఇప్పుడు మరలా వడ్డీరేటు తగ్గించి ఆదాయానికి కోత విధించింది. కార్మికులు దీన్ని ప్రతిఘటించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

ఇపిఎఫ్‌ను నిర్వీర్యం చేసి కార్మికులను కొత్త పెన్షన్ స్కీం వైపు మరల్చాలనే దుష్టపన్నాగం ఇదులో ఇమిడి ఉంది. ఇపిఎఫ్ వడ్డీరేటు తగ్గింపును కార్మికులంతా తిప్పి కొట్టాలని కోరుతున్నాం. మోడీ ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి